క్లుప్తంగా

బీఆర్‌ఎస్‌లో చేరిక



పార్టీలోకి ఆహ్వానిస్తున్న పుట్ట మధు

ముత్తారం: మండలంలోని అడవిశ్రీరాంపూర్‌కు చెందిన 20 మంది యువకులు శనివారం పెద్దపల్లిలో జెడ్పీచైర్మన్ పుట్ట మధూకర్ సమక్షంలో బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. గ్రామంలో ఓటు హక్కు నమోదు చేసుకున్న 20 మంది యువకులు పుట్ట మధు చేస్తున్న సంక్షేమ అభివృద్ధికి ఆకర్షితులమై బీఆర్‌ఎస్‌లో చేరినట్లు ఆ యువకులు తెలిపారు. ఎంపీపీ జక్కుల ముత్తయ్యపటేల్, జెడ్పీటీసీ చెలుకల స్వర్ణలత, సర్పంచుల ఫోరం మండల కన్వీనర్ నూనె కుమార్, పీఏసీఎస్ చైర్మన్ రాజిరెడ్డి, వైస్ చైర్మన్ పోతిపెద్ది రమణరెడ్డి, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు కిషన్‌రెడ్డి, వైస్ ఎంపీపీ రవీందర్‌రావు, స్థానిక నాయకులు నిమ్మతి రమేశ్, దుబాసి శ్రీనివాస్, సతీశ్, సమ్మయ్య ఉన్నారు.

జిమ్ కేంద్రాల వద్ద పరిశుభ్రత పాటించాలి



పరిశీలిస్తున్న కమిషనర్ మల్లికార్జున్

సుల్తానాబాద్: జిమ్ కేంద్రాల వద్ద క్రీడాకారులతో పాటు వాకర్స్ పరిశుభ్రత పాటించాలని మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున్ సూచించారు. మున్సిపల్ పరిధిలో ఉన్న పూసాల వాకింగ్ ట్రాక్‌తో పాటు జిమ్ కేంద్రాన్ని శనివారం ఆయన పరిశీలించారు. పట్టణ ప్రాంతాలతో పాటు గ్రామీణ ప్రాంత ప్రజలు నిత్యం వాకింగ్ చేస్తున్నందున ప్రజలకు అసౌకర్యం కలగకుండా ఉండేందుకు కార్మికులతో శుభ్రం చేయిస్తున్నామని, వాకర్ సైతం చెత్తను ఎక్కడ పడితే అక్కడ వేయొద్దన్నారు. చెరువులు, కుంటల్లో చెత్త వేసేస్తే దుర్వాసన వెదజల్లే అవకాశం ఉందని, మున్సిపల్ సిబ్బందికి చెత్త ఇవ్వాలని కోరారు. ఆయన వెంట కౌన్సిలర్ గుర్రాల శ్రీనివాస్ ఉన్నారు.

లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో షుగర్ పరీక్షలు

కమాన్‌పూర్: మండల కేంద్రంలోని ఎక్స్‌రోడ్డు వద్ద పెద్దపల్లి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో శనివారం ఉచితంగా మధుమేహ(షుగర్) పరీక్షలు చేశారు. అనంతరం క్లబ్ అధ్యక్షుడు సాదుల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మారుతున్న ఆహారపు అలవాట్లతో చాలా మంది షుగర్ వ్యాధి బారిన పడుతున్నారని అన్నారు. వేల్పుల రమేశ్, మీసాల సత్యనారాయణ, మట్ట రాంరెడ్డి పాల్గొన్నారు.

ఆలయానికి విరాళం



విరాళం అందజేస్తున్న విజయ్‌కుమార్

సుల్తానాబాద్: మున్సిపల్ పరిధిలోని పూసాలలో ఉన్న శ్రీలక్ష్మీనారాయణ స్వామి దేవాలయ పునర్ నిర్మాణానికి కామణి సంజన–విజయ్‌కుమార్ దంపతులు రూ.10,116 విరాళం అందజేశారు. ఆలయ పునన్ నిర్మాణానికి దాతలు సహకరించాలని ఆలయ కమిటీ చైర్మన్ కోట రంగారెడ్డి కోరారు. ఆలయ కమిటీ సభ్యులు పురం రమణ పాల్గొన్నారు.

వృద్ధులకు దుప్పట్లు పంపిణీ

యైటింక్లయిన్‌కాలనీ: రామగుండం కార్పొరేషన్ యైటింక్లయిన్‌కాలనీ 18వ డివిజన్ అల్లూరు గ్రామంలోని వృద్ధులకు శనివారం దీప్తి మహిళా సమితి ఎన్టీపీసీ రామగుండం ఆధ్వర్యంలో దుప్పట్లు పంపిణీ చేశారు. దీప్తి మహిళా సమితి అధ్యక్షురాలు చిన్మయి దాస్, డివిజన్ కార్పొరేటర్ బాదె అంజలీదేవి, సమితి సభ్యులు సీనియర్ నాయకులు ఉర్జస్వల దేశాయ్, పద్మశ్రీ, మంజులారెడ్డి, సుహాసిని, డీఎంఎస్ కమిటీ సభ్యులతో పాటు కాలేశ్వరముక్తేశ్వర దేవస్థానం డైరెక్టర్ ఆరెల్లి సత్యనారాయణగౌడ్ పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

కమాన్‌పూర్: మండలంలోని జూలపల్లికి చెందిన ఇరుగురాల పూజిత వివాహం ఆదివారం జరగనుంది. కాగా పూజిత నిరుపేద కుటుంబానికి చెందినది కావడంతో సందరం ఫౌండేషన్ ఫౌండర్, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు బోనాల వెంకటస్వామి శనివారం 50కిలోల బియ్యం అందజేశారు. అలాగే ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ఆదేశాల మేరకు కాంగ్రెస్ నాయకులు రూ.37వేలు పూజిత తండ్రి ఓదెలుకు అందజేశారు.

అల్లం వీరయ్యకు సన్మానం

మంథని: తెలంగణ భాషా దినోత్సవం సందర్భంగా మంథనిలోని విద్యార్థి యువత ఆధ్వర్యంలో ప్రముఖ రచయిత అల్లం వీరయ్యను సన్మానించారు. శనివారం సంస్థ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో తెలుగు భాషా వ్యక్తీకరణలో అనుభవాలను పలువురు వక్తలు పంచుకున్నారు.





ఇంటీరియర్ అదరహో

- ఇంటి నిర్మాణంలో కొత్తదనంపై ఆసక్తి చూపుతున్న పట్టణవాసులు
- అంతా ఆన్‌లైన్ ఆపరేటింగ్
- ఇంట్లోనే ఆహ్లాదం పొందేలా లేటెస్ట్ డిజైన్

సండే స్పెషల్

అలెక్సా లైట్స్ ఆన్, లైట్స్ ఆఫ్.. అలెక్సా ఏసీ ఆన్, ఏసీ ఆఫ్.. అలెక్సా టీవీ ఆన్, టీవీ ఆఫ్ అనగానే వాటంతట అవే వెలుగుతూ ఆగిపోతూ మనిషి సాయం లేకుండా అన్నీ పనిచేస్తున్నాయి. ఇంటీరియర్ డెకరేషన్లకు మక్కువ చూపుతూ అందంగా గృహాన్ని అనుకున్న రీతిలో మలుచుకుంటున్నారు పట్టణవాసులు. అన్‌లిమిటెడ్ నెట్‌తో సీసీ కెమెరాలు, కొత్తదనం కోసం హాల్‌లోనే పిల్లర్‌పై బెడ్‌రూం, కిడ్స్ బెడ్‌రూం, ఓపెన్ కిచెన్‌తో లేటెస్ట్ డిజైనింగ్‌తో మాడిఫికేషన్ చేస్తూ ఉన్న ఇంట్లోనే ఆనందం వెతుక్కుంటున్నారు ఇంటి యజమానులు. పెరుగుతున్న సాంకేతికతతో అంతా సెల్‌ఫోన్ ఆధారంగా ఆపరేటింగ్ ఆన్‌లైన్ అయిపోతోంది. పెద్దపల్లి చీకురాయి రోడ్‌లో ఓ ఇంటి యజమాని తన అందమైన గృహాన్ని అనుకున్న విధంగా డెకరేట్ చేసుకొని ఇంట్లోనే ఆనందంగా నచ్చిన విధంగా ఉంటున్నాడు. పని ఒత్తిడి నుంచి ఉపశమనం కోసం ఎక్కడికో వెళ్లొద్దని, ఇల్లే స్వర్గ సీమ అన్న చందంగా ఇంటినే అందంగా తీర్చిదిద్దుకుంటే మనకు, పిల్లల మనసుకు నచ్చేలా ఉంటుందని అంటున్నాడు ఇంటి పెద్ద.

– సాక్షి ఫొటోగ్రాఫర్, పెద్దపల్లి







పూర్వ విద్యార్థుల సమ్మేళనం



సమ్మేళనంలో పూర్వ విద్యార్థులు

కమాన్‌పూర్: మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో 1984–85లో పదో తరగతి వరకు విద్యనభ్యసించిన పూర్వ విద్యార్థులు శనివారం సమ్మేళం నిర్వహించారు. ఒకరినొకరిని ఆప్యాయంగా పలకరించుకుంటూ చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. గురువులను సన్మానించారు.

ఘనంగా పెద్దమ్మతల్లి బోనాలు



ఊరేగింపుగా వెళ్తున్న మహిళలు

యైటింక్లయిన్‌కాలనీ: రామగుండం కార్పొరేషన్ 19వ డివిజన్ న్యూమారేడుపాక గ్రామంలోని ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో శనివారం పెద్దమ్మతల్లి బోనాలు ఘనంగా నిర్వహించారు. మహిళలు బోనాలతో పెద్దమ్మ తల్లి ఆలయం వరకు ఊరేగింపుగా వెళ్లి అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. డివిజన్ కార్పొరేటర్ తాళ్ల అమృత రాజయ్య, ముదిరాజ్ కులసంఘం నాయకులు పాల్గొన్నారు.

ధర్మసమాజ్ పార్టీ పాదయాత్ర

కమాన్‌పూర్: మండలంలోని పెంచికల్‌పేట, సిద్దిపల్లె, రొంపికుంట గ్రామాల్లో ధర్మ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో పాదయాత్ర నిర్వహించారు. ఆ పార్టీ ప్రతిపాదిత ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీనివాస్ పాదయాత్ర నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో నిర్వహించనున్నట్లు తెలిపారు. గణేశ్, వంశీ, సాగర్, శ్రీకాంత్, ప్రవీణ్, రవి, విష్ణు పాల్గొన్నారు.

రానున్న ఎన్నికల్లో గెలిపిస్తే మరింత అభివృద్ధి



ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే చందర్

గోదావరిఖని: రాబోయే ఎన్నికల్లో తనను గెలిపిస్తే మరింత అభివృద్ధి చేస్తానని రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ కోరారు. పట్టణంలోని 37వ డివిజన్‌లోని చంద్రశేఖర్‌నగర్‌లో ప్రజా అంకిత యాత్ర నిర్వహించారు. ముందుగా డివిజన్‌లోని హనుమాన్ ఆలయంలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు చేసి యాత్రను ప్రారంభించారు. చివరి శ్వాస ఉన్నంతవరకు రామగుండం ప్రజలకు సేవ చేస్తానన్నారు. ఎమ్మెల్యేగా గెలుపొందిన నాటి నుంచి రామగుండం ప్రజలకు సేవ చేయడమే పరమావధిగా పని చేస్తున్నానన్నారు. ప్రజా అంకితయాత్ర ద్వారా పల్లెనిద్ర, బస్తీ నిద్ర కార్యక్రమం చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. కార్పొరేషన్‌లో రూ.350కోట్లతో ప్రతి డివిజన్‌లోని ప్రజలకు మౌలిక వసతులతో పాటు ప్రజా సమస్యలు పరిష్కారించామన్నారు. నగర డిప్యూటీ మేయర్ నడిపెల్లి అభిషేక్‌రావు, కార్పొరేటర్ పెంట రాజేశ్, నాయకులు కొమ్ము వేణుగోపాల్, దొంత శ్రీనివాస్, కల్వచర్ల కృష్ణవేణి, జనగామ కవితాసరోజిని, పాముకుంట్ల భాస్కర్, చిలకలపల్లి శ్రీనివాస్, ఆడప శ్రీనివాస్ పాల్గొన్నారు.

మోదీ పాలనకు ప్రజామోదం



మాట్లాడుతున్న బాల్‌రెడ్డి

పెద్దపల్లిరూరల్: భారత ప్రధాని మోదీ నీతివంతమైన పాలనకు ప్రజామోదం ఉందని బీజేపీ ఎస్సీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి జాడి బాల్‌రెడ్డి అన్నారు. పెద్దపల్లిలో శనివారం జరిగిన ఎస్సీసెల్ సమావేశంలో ఆయన మాట్లాడారు. సీఎం కేసీఆర్ మోసపూరిత పాలన సాగిస్తున్నారని ఆరోపించారు. 12న హైదరాబాద్‌లో జరగనున్న మెగా సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని కోరారు. నాయకులు పల్లె సదానందం, రాజు, ఆనంద్, మల్లేశం పర్వ సమ్మయ్య, వెంకటేశ్, నవీన్, కైలాస్, శ్రీనివాస్, సంతోష్, మల్లేశ్ ఉన్నారు.

తోటి విద్యార్థుల ఔదార్యం

పాలకుర్తి: మండలంలోని జీడీనగర్ గ్రామపంచాయతీ పరిధిలోని యూనివర్సల్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల విద్యార్థులు అనారోగ్యంతో బాధపడుతున్న విద్యార్థికి ఆర్థికసాయం అందించారు. పాఠశాలలో పదో తరగతి చదువుతున్న బంక శ్రావణి గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతూ ఇటీవల ఆసుపత్రిలో చేరింది. పరీక్షించిన వైద్యులు గుండెకు సర్జరీ చేయాలని సూచించారు. శ్రావణి తండ్రి రవీందర్ పక్షవాతంతో బాధపడుతున్నాడు. శ్రావణి కుటుంబ ఆర్థిక పరిస్థితిని తెలుసుకున్న పాఠశాల యాజమాన్యం చేయూత అందించేందుకు ముందుకు వచ్చింది. విద్యార్థుల నుంచి విరాళాలు సేకరించింది. పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు, యాజమాన్యం కలిసి సేకరించిన రూ.66,938 శనివారం శ్రావణి కుటుంబానికి అందజేశారు. దాతలు స్పందించి సాయం చేయాలని కరస్పాండెంట్ ఇస్మాయిల్, శ్రావణి కుటుంబసభ్యులు కోరారు.

సంక్షిప్త వార్తలు

✦ బీజేపీకి పలువురి రాజీనామా

సుల్తానాబాద్: పట్టణానికి చెందిన బీజేపీ నాయకులు ఆరెపల్లి రాహుల్ బీజేపీకి రాజీనామా చేశారు. ఈ మేరకు శనివారం రాజీనామా లేఖను పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డికి పంపించినట్లు తెలిపారు. తనతో పాటు 198వ బూత్ అధ్యక్షుడు సుంకె శ్రీశైలం, బీజేవైఎం మండల ప్రధాన కార్యదర్శి టీకే రాణా ప్రతాప్, 202వ బూత్ అధ్యక్షుడు ఆరెపల్లి కిషోర్, కార్యదర్శి మహేందర్, హరీశ్ రాజీనామా చేశారని రాహుల్ పేర్కొన్నారు.

✦ విజేతలకు బహుమతి పంపిణీ

రామగుండం: ఇటీవల జరిగిన ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకొని పట్టణంలోని క్రియేటివ్ ట్యూటోరియల్స్‌లో విద్యార్థులకు 'నేటి సమాజంలో ఉపాధ్యాయుల పాత్ర' అనే అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించినట్లు ట్యూటోరియల్ ప్రతినిధి కన్నూరి లక్ష్మణ్‌రావు తెలిపారు. ఈ మేరకు శనివారం వ్యాసరచన పోటీల్లో రామగుండం హైస్కూల్ విద్యార్థులు రాహుల్‌సాయి–ప్రథమ, నవ్య–ద్వితీయ, నితిన్–తృతీయ (విశ్వభారతి హైస్కూల్) విద్యార్థులు ప్రతిభ కనబరిచారు.

✦ యువతి అదృశ్యం

పెద్దపల్లిరూరల్: పెద్దపల్లి మండలం బొంపల్లికి చెందిన యువతి (19) శుక్రవారం రాత్రి నుంచి కనిపించడంలేదని ఆమె తల్లి పోలీసులకు శనివారం ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వెంకటేశ్ తెలిపారు.

✦ ఓసీపీ–3 ఇంజినీర్‌గా రాజాజీ

గోదావరిఖని: ఆర్జీ–2 ఏరియా ఓసీపీ–3 ప్రాజెక్టు ఇంజినీర్‌గా జీవీ రాజాజీ శనివారం బాధ్యతలు స్వీకరించారు. ప్రాజెక్టు అధికారులు ఆయనను సన్మానించి పుష్పగుచ్ఛం అందించారు.

✦ బీజేపీ టికెట్ కోసం సదానందం దరఖాస్తు

పెద్దపల్లిరూరల్: మండలంలోని హన్మంతునిపేటకు చెందిన కందుల సదానందం పెద్దపల్లి అసెంబ్లీ స్థానానికి పోటీ చేసే అవకాశం కల్పించాలని బీజేపీ అధిష్టానానికి దరఖాస్తు చేసినట్లు తెలిపారు.

✦ రామగుండం అసెంబ్లీ స్థానానికి దరఖాస్తు

జ్యోతినగర్: రామగుండం అసెంబ్లీ నియోజకవర్గ బీజేపీ అభ్యర్థిగా తనకు అవకాశం కల్పించాలని హైదరాబాద్‌లోని రాష్ట్ర కార్యాలయంలో శనివారం కార్పొరేషన్ మూడో డివిజన్ జంగాలపల్లెకు చెందిన సిలివేరి గణేశ్ దరఖాస్తు చేశాడు.

✦ బీజేపీ ఎమ్మెల్యే టికెట్‌కు దరఖాస్తు

రామగుండం: బీజేపీకి చెందిన మంద శ్రీనివాస్ తనకు రామగుండం ఎమ్మెల్యే అభ్యర్థిగా అవకాశం కల్పించాలని శనివారం హైదరాబాద్‌లోని పార్టీ కార్యాలయంలో దరఖాస్తు చేశారు.

✦ సీపీఎం నిరసన

జ్యోతినగర్: ఎన్టీపీసీ రామగుండం మేడిపల్లి సెంటర్‌లో సీపీఎం నిరసన కార్యక్రమంలో భాగంగా శనివారం సీపీఎం జిల్లా కమిటీ కార్యవర్గ సభ్యులు ఎరవెల్లి ముత్యంరావు పాల్గొని మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను అనుసరిస్తోందని ఆరోపించారు. నాయకులు భిక్షపతి, గీట్ల లక్ష్మారెడ్డి, నాంసాని శంకర్ పాల్గొన్నారు.

✦ పట్టణాల్లో ఉపాధిహామీ అమలు చేయాలి

జ్యోతినగర్: కేంద్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లో అమలు చేస్తున్న ఉపాధిహామీ పథకాన్ని పట్టణంలో అమలు చేయాలని సీపీఎం ఎన్టీపీసీ ఏరియా కమిటీ కార్యదర్శి ఎం.రామాచారి డిమాండ్ చేశారు. రామగుండం కార్పొరేషన్ రెండో డివిజన్ ఇందిరమ్మ కాలనీ భూపోరాట కేంద్రం వద్ద శనివారం సీపీఎం కేంద్రకమిటీ పిలుపు మేరకు చేపట్టిన నిరసనలో కరపత్రాలను విడుదల చేశారు.

✦ కాంగ్రెస్‌లో చేరికలు

ఓదెల: మండలంలోని బాయమ్మపల్లెలో పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే చింతకుంట విజయరమణరావు ఆధ్వర్యంలో ఆయా పార్టీల నుంచి శనివారం రాత్రి కాంగ్రెస్ పార్టీలో చేరారు.

పెద్దపల్లి కాంగ్రెస్ టికెట్ బీసీలకు ఇవ్వాలి



మాట్లాడుతున్న నాయకులు

ఓదెల: పెద్దపల్లి అసెంబ్లీ కాంగ్రెస్ టికెట్‌ను బీసీకి ఇవ్వాలని యువజన కాంగ్రెస్ నాయకుడు, ఉపసర్పంచులు గ్యారవేని నాగరాజుయాదవ్, వేల్పుల ఐలయ్య కోరారు. మండలంలోని కొలనూర్‌లో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. 24 ఏళ్లుగా ప్రతిపక్షంలో ఉంటూ ఓటమి ఎరుగని ఓదెల జెడ్పీటీసీ గంట రాములుయాదవ్‌కు కాంగ్రెస్ టికెట్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. పెద్దపల్లి నియోజకవర్గంలో 50వేలకు పైగా యాదవులు ఉన్నారని, బీసీలంతా గంట వైపు చూస్తున్నారన్నారు. సమావేశంలో ముదిరాజ్ సంఘం నాయకులు రేగుల తిరుపతి, నాయకులు మద్దినవేని రవి, తుమ్మల లక్ష్మయ్య, వేల్పుల రమేశ్, బేరం అనిల్, సింగరవేని కుమార్, గ్యారవేని అనిల్, సంపత్ పాల్గొన్నారు.

పోషకాహార వారోత్సవాలు

రామగుండం: అంతర్గాం మండల పరిధిలోని ముర్మూర్ గ్రామంలో ఉన్న ఆదర్శ (మోడల్) అంగన్‌వాడీ కేంద్రంలో పోషకాహార వారోత్సవాలు నిర్వహించారు. సమావేశానికి తహశీల్దార్ పి.రామ్మోహన్‌రావు, సీడీపీవో గండ్ల స్వరూప హాజరయ్యారు. గర్భిణులకు సీమంతం, బాలింతలు, గర్భిణులు తీసుకోవాల్సిన పౌష్టికాహారంపై అవగాహన కల్పించారు. అనంతరం వివిధ అంగన్‌వాడీ కేంద్రాల నిర్వాహకులు బూత్ లెవల్ ఆఫీసర్లకు ఓటరు నమోదుపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కేంద్రం నిర్వాహకురాలు పెండ్యాల విమల, మండల సూపర్‌వైజర్ పుష్పలత తదితరులు పాల్గొన్నారు.

మహిళల రక్షణపై ప్రత్యేక దృష్టి

పెద్దపల్లిరూరల్: మహిళల రక్షణపై ప్రత్యేక దృష్టిసారించామని, ప్రత్యేకమైన చట్టాలు, టోల్‌ఫ్రీ నంబర్లను అందుబాటులోకి పోలీసుశాఖ తెచ్చిందని ఎస్సై మౌనిక తెలిపారు. పెద్దపల్లిలోని ట్రినిటీ డిగ్రీ కాలేజీలో శనివారం విద్యార్థినులకు మహిళా చట్టాలపై అవగాహన కల్పించారు. మహిళలు తమ రక్షణ కోసం వాట్సాప్ నెంబరు 6303923700కు సమాచారం ఇవ్వొచ్చని పేర్కొన్నారు.

ఎమ్మార్పీఎస్ రిలే నిరాహార దీక్షలు

గోదావరిఖనిటౌన్: ఎస్సీ వర్గీకరణను డిమాండ్ చేస్తూ ఎమ్మార్పీఎస్ నాయకులు శనివారం మున్సిపల్ కార్పొరేషన్ సమీపంలో రిలే నిరాహార దీక్షలు ప్రారంభించారు. నియోజకవర్గ ఇన్‌చార్జి రవికుమార్, నాయకులు శ్రావణ్, రాజయ్య, దశరథం, కొమురయ్య, బానేష్, గోపాల్, శంకరయ్య, చందు, చక్రి, శివ, రాజు పాల్గొన్నారు.

కల్వచర్ల విద్యార్థికి ప్రశంసాపత్రం



ప్రశంసాపత్రం అందుకుంటున్న శాంతి

రామగిరి: మండలంలోని కల్వచర్లకు చెందిన నిమ్మలపూడి శాంతి శుక్రవారం గవర్నర్ తమిళిసై చేతుల మీదుగా ప్రశంసాపత్రం అందుకున్నారు. 2020లో జాతీయ విద్యావిధానం అమల్లోకి తీసుకొచ్చి 4ఏళ్లు పూర్తయిన సందర్భంగా విద్యార్థులు, సామాన్య ప్రజల నుంచి సామాజిక ఆర్థిక అసమానతలను రూపుమాపడంలో విద్యపాత్రపై వ్యాసరచన పోటీలకు ఆహ్వానించారు. వ్యాసరచన పోటీల్లో గ్రామానికి చెందిన నిమ్మలపూడి శాంతి రాష్ట్రస్థాయిలో తృతీయ స్థానంలో నిలవడంతో గవర్నర్ చేతుల మీదుగా ప్రశంసాపత్రంతో పాటు పారితోషకం అందుకున్నారు. శాంతి పెద్దపల్లి ట్రినిటి డీగ్రీ కళాశాలలో బీఎస్సీ మూడో సంవత్సరం చదువుతోంది. శాంతిని సర్పంచ్ గంట పద్మ శనివారం సన్మానించారు.

బీఎస్పీతోనే బహుజనులకు న్యాయం



జూలపల్లి: పార్టీలో చేరిన గ్రామస్తులతో ఉష

జూలపల్లి: సబ్బండ వర్గాలకు సమన్యాయం బీఎస్పీతోనే సాధ్యమని బీఎస్పీ పెద్దపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి దాసరి ఉష అన్నారు. మండలంలోని కాచాపూర్‌లో శనివారం 'ఇంటింటా బీఎస్పీ.. గడప గడపకూ ఉష' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీలో చేరేందుకు వచ్చిన గ్రామస్తులకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం గ్రామంలో ఇంటింటా తిరిగి ప్రజా సమస్యలు తెలుసుకున్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ బీఎస్పీ అధికారంలోకి రాగానే బహుజనుల ఆభివృద్దే లక్ష్యంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తామని పేర్కొన్నారు.

బీఎస్పీలో చేరిన కాచాపూర్ గ్రామస్తులు..

కాచాపూర్ గ్రామానికి చెందిన గ్రామస్తులు బీఎస్పీలో చేరారు. కాగా వారికి దాసరి ఉష పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. పార్టీ మండల అధ్యక్షుడు సీపెల్లి కొమురయ్య, జిల్లా ఉపాధ్యక్షుడు తోట వెంకటేశ్ పటేల్, నియోజకవర్గ కోశాధికారి రియాజ్, మహిళా కోకన్వీనర్ అఖిల, నాయకులు కత్తెర్ల లక్ష్మన్, చిన్న మల్లేశం, కుమ్మరి సంపత్, అనూష, శిరీష, నవ్య, స్వాతి ఉన్నారు.

అందరం ఏకమైతే అధికారం మనదే

పెద్దపల్లిరూరల్: 'బీఆర్‌ఎస్, బీజేపీ, కాంగ్రెస్ పార్టీల జెండాలు మోసి.. జేజేలు పలికినన్ని రోజులు మనకు అధికారం దక్కదు. బడుగు, బలహీనవర్గాలకు చెందిన వారమంతా ఏకమై సత్తా చూపితే అధికారం మనదే' అని బీఎస్పీ నియోజకవర్గ ఇన్‌చార్జి దాసరి ఉష అన్నారు. పెద్దపల్లిలో శనివారం పలు మండలాలకు చెందిన నాయకులు బీఎస్పీలో చేరారు. కార్యక్రమంలో నాయకులు రియాజ్, నవీన్, మహేశ్, రవి, సదానందం, అశోక్, శివ, రమేశ్ ఉన్నరు.

కాంగ్రెస్ అభ్యర్థికి ఓటేయాలి



రైతులతో మాట్లాడుతున్న మనాలి ఠాకూర్

రామగుండం: రాబోయే సాధారణ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థికి ఓటు వేసి రైతు ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకువద్దామని డీసీసీ అధ్యక్షుడు మక్కాన్ సింగ్‌ఠాకూర్ సతీమణి మనాలీఠాకూర్ కోరారు. అంతర్గాం మండల పరిధిలోని పెద్దంపేట, బ్రాహ్మణపల్లి, ఆకెనపల్లి గ్రామాల రైతు కూలీలను కలిసి కాంగ్రెస్ ప్రభుత్వంతో రైతులకు కలిగే ప్రయోజనాలు వివరించారు. మక్కాన్ అనుచరులు సుధాకర్, తిరుపతి, రమేశ్, శ్రీనివాస్, భోజన్న ఉన్నారు.

అనుమానాస్పదంగా యువకుడి మృతి

పెద్దపల్లిరూరల్: జిల్లాకేంద్రంలోని కమ్మరివాడ ప్రాంతంలో శనివారం రాత్రి యాదగిరి సాయి (23) మృతదేహాన్ని స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. సాయి కొంతకాలం గ్యాస్ సిలిండర్ల డెలివరీ బాయ్‌గా పనిచేశాడని, కొద్దిరోజులుగా మద్యం బానిసయ్యాడని స్థానికుల తెలిపారు. అతిగా మద్యం సేవించడంతోనే చనిపోయి ఉంటాడని భావిస్తున్నారు. పోలీసులు సంఘటనస్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

తెలంగాణ భాషా దినోత్సవం

పాలకుర్తి: బసంత్‌నగర్‌లోని ఆలీవర్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో శనివారం కవి కాళోజీ నారాయణ జయంతి పర్వదినాన్ని పురస్కరించుకుని తెలంగాణ భాషా దినోత్సవం నిర్వహించారు. ఈసందర్భంగా తెలుగుభాష ప్రాముఖ్యత గురించి విద్యార్థులకు వివరించారు. విద్యార్థులు ప్రదర్శించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. పాఠశాల కరస్పాండెంట్ జాఫర్‌బేగ్, హెచ్‌ఎం.వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు శ్రీదేవి, అనిత, గీత పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి చేయూత



బాండ్ అందజేస్తున్న దాతలు

రామగుండం: అంతర్గాం మండల పరిధిలోని ఆకెనపల్లికి చెందిన నిరుపేద వ్యక్తి అలవోజు లింగమూర్తి ఇటీవల అనారోగ్యంతో మృతిచెందాడు. లింగమూర్తి కుటుంబాన్ని ఆదుకోవాలన్న ఉద్దేశంతో కాగా గ్రామానికి చెందిన గాదె సుధాకర్ కొంతమంది మిత్రుల సహకారంతో రూ.50వేలు సేకరించి బాధిత చిన్నారుల పేరుతో పోస్టాఫీసులో సుకన్య సమృద్ధి యోజన పథకంలో డిపాజిట్ చేశారు. ఈ మేరకు ఆ బాండ్‌ను శనివారం వారి కుటుంబ సభ్యులకు అందజేశారు.